05ATP09_05ATP09.qxd 09-11-2024 PM 11:18 Page 1



## కాలువను పరిశీలించిన ఆర్డీఓ



మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీఓ

**పుట్లూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని కుమ్మనమల గ్రామ పొలం నుండి యల్లనూరు మండలం బొప్పేపల్లి చెరువుకు నీరు వెళ్లడానికి వున్న కాలువను శనివారం ఆర్డీఓ గుత్తా కేశవనాయుడు పరిశీలించారు. ఇందుకు సంబంధించి మ్యాప్‌ను పరిశీలించారు. దాని ద్వారా పుట్లూరు. యల్లనూరు మండలాల ప్రజలకు తాగు, సాగునీరు అందించేందుకు అనువుగా వుంటుందన్న ఉద్దేశ్యంతో పరిశీలించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషారెడ్డి, మండల అధికారులు పాల్గొన్నారు.

## పప్పుశనగ పంటకు ఎండు తెగులు



పప్పుశనగ పంటను పరిశీలిస్తున్న ఏఓ మహబూబ్‌బాష

**యాడికి, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రైతులు సాగుచేసిన పప్పుశనగ పంటను మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాష శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం పంటకు ఎండు తెగులు సోకి పంట ఎండిపోతోందన్నారు. ఎండు తెగులు వ్యాప్తి చెందకుండా నివారణ కోసం ప్రోపికొనసోల్ లేదా టూబికొనజోల్ లీటర్ నీటిలో 2 మి.లీ కలుపుకుని పిచికారి చేస్తే తెగులును అరికట్టేందుకు అవకాశం వుందన్నారు. గ్రామ రైతులకు ఎండు తెగులు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయాధికారి రమేష్, రైతులు పాల్గొన్నారు.

## అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్రకాలనీలో వున్న అగాపే ఆశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. లక్ష్మీదేవి కుమారుడు బట్టల వ్యాపారం చేస్తున్న రమేష్, కల్పన దంపతులు తమ పెద్దకుమార్తె రాజేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు రాజేశ్వరి, భవ్య, ఆశ్రమంలోని వృద్ధులు పాల్గొన్నారు.

## శ్రీరంగనాథస్వామికి ప్రత్యేకపూజలు



శ్రీరంగనాథస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

**తాడిపత్రిరూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీరంగనాథస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం రెండవ శనివారం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామిని వివిధ రకాల పుష్పాలు, తులసి దళాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

అదేవిధంగా కోనలో వెలసిన శ్రీఆంజనేయస్వామి, శ్రీషిరిడిసాయిబాబా ఆలయాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. పెద్దఎత్తున భక్తులు కోనకు తరలివచ్చి శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీరంగనాథస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు జలపాతాల్లో స్నానాలు చేసి స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ఆలయం ఆవరణలో దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులు నిత్య అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు. ఈ కార వ్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజినేయులు, సిబ్బంది కాశీ పాల్గొన్నారు.

## రేపు మైనార్టీ వెల్ఫేర్ డే

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 11న జిల్లా మైనార్టీ వెల్ఫేర్ డే, నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా ఉదయం 10గంటలకు జిల్లా కేంద్రంలో టవర్‌క్లాక్ దగ్గర ఉన్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ విగ్రహంకు పూలమాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మైనార్టీ వెల్ఫేర్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామసుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జిల్లా ప్రజా పరిషత్‌హాల్‌లో మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్రపటానికి పూలమాల ఆవిష్కరణ, పుట్టిన రోజు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కావున ప్రజా ప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, కులమతాలకు అతీతంగా రాజకీయ పార్టీలకు, స్వతంత్ర్య సమరయోధుడైన మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి, భారతరత్న అవార్డ్‌గ్రహీతకు మన అనంతపురం జిల్లా ప్రజలు అందరూ తరలి వచ్చి ఘన నివాళులు అర్పించాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పార్థసారధికి ఘన సన్మానం



మాజీ ఎమ్మెల్యే పార్థసారధిని సన్మానిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, నవంబర్ 9 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ కదిరి మాజీ ఎమ్మెల్యే పార్థసారధి నంబుల పూలకుంట మండల కేంద్రంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పార్థసారధి బిజెపి రాష్ట్ర మైనార్టీ నాయకులు, బాబ్జాన్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాబ్జాన్ కుటుంబ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పార్థసారధి ఘనంగా సన్మానించారు. అనంతరం పార్థసారధి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు.

## శేఖన్నను పరామర్శించిన ఆంజనేయులు



గాయపడిన శేఖన్నను పరామర్శిస్తున్న ఆంజనేయులు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త**

దాడిలో గాయపడి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బేల్దారిమేస్త్రీ శేఖన్నను శనివారం భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మైదుకూరు ఆంజనేయులు పరామర్శించారు. బేల్దారిమేస్త్రీ శేఖన్నకు మండలంలోని వెలమకూరు గ్రామానికి చెందిన ఇంటి యజమానికి ఇంటి నిర్మాణ విషయంలో విభేదాలు రావడంతో శేఖన్నపై దాడి చేయడంతో తీవ్రగాయాలయ్యాయి. దీంతో శేఖన్న తాడిపత్రి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకుని మైదుకూరు ఆంజనేయులు ఆసుపత్రికి వెళ్లి అతన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. సమస్య ఏదైనా వుంటే పెద్దమనషుల సమక్షంలో పరిష్కరించుకోవాలే తప్పా దాడులకు పాల్పడడం సరైన పద్ధతి కాదన్నారు. దాడులకు పాల్పడితే న్యాయ పోరాటానికి సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాలకంబగిరి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅశ్వత్థనారాయణస్వామికి ప్రత్యేక పూజలు



శ్రీఅశ్వత్థనారాయణస్వామిని అలంకకరించిన దృశ్యం

**పెద్దపప్పూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని ఉదయం శ్రీఅశ్వత్థనారాయణస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి మహామంగళహారతి నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు



టిడిపి సభ్యత్వ నమోదు చేస్తున్న దృశ్యం

**శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త**

.టిడిపి పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పిలుపు మేరకు నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్‌చంద్రమోహన్, బోయ సత్యనారాయణ, జడేజా, రమేష్, బెస్త పాపన్న, బెస్త దస్తగిరి, నన్నే, ఆదిరెడ్డి, అంకన్న, మాసుల్ ప్రకాష్, ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెప్ప తిరునాళ్లకు ఏర్పాట్లు ముమ్మరం

**శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త**

ఈ నెల 13వ తేదిన చిలక ద్వాదశి రోజున శ్రీరంగరాయల చెరువులో నిర్వహించనున్న తెప్ప తిరునాళ్ల ఉత్సవాలకు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి నాయకురాలు బండారు లీలావతి ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంచేశారు. ప్రతి సంవత్సరం కార్తిక మాసంలో గోల్‌కొండ వెంకట రమణ స్వామి, సీతారామ ఆత్మస్వామి, కన్యకపరమేశ్వరులు శ్రీ రంగరాయల చెరువులో తెప్పోత్సవంలో ప్రజలు ఊరేగిస్తారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రానుండటంతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ప్రత్యేకంగా ఈ సారి చెరువు కట్టపై 15 విద్యుత్ స్తంభాలు ఏర్పాటుచేసి వాటికి ఎల్ఇడి ఫోకస్ లైట్లు ఏర్పాట్లు చేశారు.



విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న దృశ్యం

## 2029లో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే మన లక్ష్యం

### కార్యకర్తల సమావేశంలో డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా



సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా

**కదిరి, నవంబర్ 9 ప్రభాతవార్త**

2029లో జరిగే ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికునిగా పని చేయాలని సత్యసాయిజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనాయతుల్లా పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని రోడ్ల భవనాల అతిథి గృహంలో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఇస అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో జరిగిన లోటుపాట్లను మరిచి వచ్చే ఎన్నికల్లో ప్రధానిగా రాహుల్ గాంధీని, ఏపిలో ముఖ్యమంత్రిగా షర్మిలమ్మను చేసుకునేలా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు వచ్చినా తాను అండగా ఉంటానని కలిసి కట్టుగా ప్రతి కార్యకర్త పార్టీ పిలుపుఇచ్చిన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో సీనియర్ కా ంగ్రెస్‌పార్టీ నాయకులు ఇందాదుల్లా ఖాన్, ఆరీఫ్ అలీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు వేగవంతం



టీడీపీ సభ్యత్వం పొందుతున్న దృశ్యం

**నల్లమాడ నవంబర్ 09 ప్రభాతవార్త,**

మండల కేంద్రంలోని సత్యసాయి రోడ్డులో బుట్టినాగభూషణంనాయుడు ఆధ్వర్యంలో శనివారం పెద్దఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు అనేక ఇబ్బందులకు గురికావడం జరిగిందని పార్టీకోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశంపార్టీ అండదండలు అందివ్వడంలో భాగంగా కార్యకర్తలకు సభ్యత్వనమోదు కార్యక్రమంలో క్రీయాశీలక సభ్యులకు ప్రత్యేకమైన సభ్యత్వం కల్పించి రూ.5లక్షల భీమా సౌకర్యంతో పాటు ప్రమాదానిక గురైన వారికి వైద్యచికిత్సలు నిమిత్తం అందివ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలరు మైలేశంకర, అరవింద్‌బాబు, కేశవరెడ్డి,రవికుమార్, మంజునాథరెడ్డి,హనుమంతురెడ్డి,సోమశేఖర్‌రెడ్డి, గంగులప్ప, మహేంద్రనాయక్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా తెలుగుదేశం సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు చేసుకున్న గ్రామ ప్రజలు

**తనకల్లు, నవంబర్ 09 ప్రభాతవార్త**

మండల పరిధిలోని దిగువ తొట్లపల్లి గ్రామ పంచాయితీలో తెలుగుదేశం మండల తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు జోరుగా సాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు ఎనిర్వహించడమైనది. అంతేకాకుండా మనిషి ప్రమాదాల్లో మృతి చెందితే వారికి ఐదు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని, ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షుడు కావాడి ప్రవీణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, షేక్ మహబూబ్, పురుషోత్తం రెడ్డి, మొబ్బు అనిల్‌కుమార్‌రెడ్డి, సుబ్బిరెడ్డి, నీలకంఠరెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి, వేమనారాయణ, మనోజ్‌రెడ్డి, నరసింహులు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాష్టమి సందర్బంగా గోపూజ



గోపూజ నిర్వహిస్తున్న మహిళలు

**తనకల్లు, నవంబర్ 09 ప్రభాతవార్త:**

తనకల్లు మండల పరిధిలోని సిఆర్‌పల్లి గ్రామం గోపిరెడ్డి వారిపల్లి మరియు తనకల్లులో గోపాష్టమి వేడుకలు సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోపాష్టమి గోపూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ జిల్లా సామాజిక సమర్థత శ్రీనివాస్‌నాయుడు, ప్రఖండ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ గోమాతలో అందరూ దేవుళ్ళు కొలువై ఉన్నారని, గోవులు పూజించడం ద్వారా సర్వ రోగాలు నమం అవుతాయని, గోవును కాపాడుకోవడం మనందరి బాధ్యత అని తెలియజేశారు. అదే విధంగా ఎవరైతే గోపూజ నిర్వహిస్తారో వారికి ఆయురారోగ్యాలు కీర్తి, ధనం, జ్ఞానం, క్షేమం లభిస్తాయని, పాపాలు తొలగిపోయి పుణ్యఫలం లభిస్తుందని, గోవు లక్ష్మిదేవి స్వరూపం కావడంతో గోపూజ చేస్తే సకాల ఐశ్వర్యాలను పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సామాజిక సమర్థత శ్రీనివాస్‌నాయుడు, ప్రఖండ కార్యదర్శి శ్రీరాములు, నరేష్, గంగాధర్, సురేష్, వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు సోమలదొడ్డిలో ఉచిత వైద్య శిబిరం

### అవకాశానికి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్.

**అనంతపురం రూరల్,నవంబర్09ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామ పంచాయితీలోని ప్రభుత్వం పాఠశాలలో ఆదివారం ఉదయం 9 గంటలకు హర్షిత మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో గ్రామ సర్పంచ్ లింగేశ్వరి,గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ తెలిపారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రక్త పరీక్షలు,షుగర్,బిపి పరీక్షలతో పాటు వివిధ రకాల వైద్య సేవలు నిర్వహించడం జరుగుతుందని కావున ఈ అవకాశంను గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ప్రజాపోరుయాత్ర కరపత్రాల పంపిణీ



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండలంలో శనివారం సిపిఎం పార్టీ ప్రజాపోరుయాత్ర కరపత్రాలను నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సూరి, వెంకటచౌదరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారం మోపుతున్నాయన్నారు. ధరలు హద్దు అదుపు లేకుండా పెరగడంతో సామాన్య మధ్యతరగతి ప్రజల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయన్నారు. విద్యుత్ చార్జీలు పెంచమంటూ తక్షణం ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో 6,400 కోట్ల రూపాయల భారాన్ని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలపై వేయడాన్ని సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. ఉచిత ఇసుక అందించి కార్మికులకు వెంటనే ఉపాధి కల్పించాలన్నారు. వీటన్నింటిపై ఈ నెల 14న మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతులు, కూలీలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు భాస్కర్‌రెడ్డి, పెద్దయ్య, నాగభూషణ్, ఏ.పెద్దయ్య, ఆదినారాయణ, కుళ్లాయప్ప, గురుస్వామి, నారాయణస్వామి, నాగేష్, రైతులు, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు, సిబ్బంది

**యల్లనూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ప్రకృతి ప్రాజెక్ట్ నిర్వాహకులు డాక్టర్ సుప్రజ దాసరి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ లోకేష్‌కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటి పచ్చదనాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై వుందని గుర్తు చేశారు. మొక్కలను విరివిగా నాటి ప్రతి గ్రామాన్ని ఒక ఉద్యానవనంలా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ మధుకుమార్, ఎఎన్ఎం శ్రీదేవి, కాశీరాణి, గౌరీ, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపు



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

**అమడగూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**

ఎన్నికల కమీషన్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలో శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఓటర్ నమోదు స్పెషల్ క్యాంపును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం మండలంలోని మహమ్మదాబాద్, కసముద్రం, కొట్టువారిపల్లిల్లోని పోలింగ్ బూతుల్లో జరుగుతున్న కార్యక్రమాన్ని తహశీల్దార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 2025 జనవరి 1వతేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు నూతనంగా ఓటర్ నమోదు చేసుకోవాలన్నారు. మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద బిఎల్ఇలు వుంటారని ఓటు హక్కు లేని వారు వినియోగించుకోవాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, బూత్‌స్థాయి అధికారులు, విఆర్ఒలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## టిసి వరుణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన తోట ఓబులేసు



టిసి వరుణ్‌కి శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

**శింగనమల, నవంబర్ 9 ప్రభాతవార్త**

అహుడా ఛైర్మన్‌గా నియమితులైన ఉమ్మడి అనంతపురం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు టిసి వరుణ్‌కు మండల జనసేన పార్టీ తరుపున జనసేన పార్టీ మండల కన్వీనర్ గుమ్మేపల్లి తోట ఓబులేసు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు అధ్వానం.. ఆర్ అండ్ బి అధికారులు స్పందించండి

**నంబులపూలకుంట, నవంబర్ 9 ప్రభాతవార్త**

ధనియాని చెరువు గ్రామ సమీపంలోని చెరువు వద్ద కదిరి రాయచోటి ప్రధాన రహదారి డైవర్షన్ రోడ్డులో లారీ ఇరకపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. గతంలో రోడ్డు పనుల నిమిత్తం ఉన్న బ్రిడ్జిని తొలగించి డైవర్షన్ రోడ్డు ఏర్పాటు చేయడం ఆ బ్రిడ్జిని పట్టించుకోకపోవడంతో కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షానికి డైవర్షన్ రోడ్డుకి పక్కన పెద్ద ఎత్తున నీరు నిలబడి డైవర్షన్ రోడ్డు మీద కాలవల నీరు ప్రవహిస్తూ ఉంది ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంతోనే రాకపోకలకు అంతరాయం కలిగిందని ప్రయాణికులు అనుకుంటున్నారు. ఇరుక్కుపోయిన లారీని తొలగిస్తే తప్ప రాకపోకలు జరగవని అంటున్నారు.

## నేడు టిడిపి కార్యకర్తల సమావేశం

**అమడగూరు, నవంబర్ 9 ప్రభాతవార్త**



గోపాల్‌రెడ్డి

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా వారు టిడిపి సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు అవగాహన కల్పిస్తారన్నారు. కావునా ఈ సమావేశానికి మండలంలోని మాజీ జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, బూత్ కన్వీనర్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతంనచేయాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీలను సన్మానించిన బిజేపి నాయకులు

మడకశిర నవంబర్ 09 ప్రభాతవార్త;



ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలను సన్మానించిన బిజేపి నాయకులు

మండల పరిధిలోని బుళ్లసముద్రం గ్రామంలో బిజేపి చంద్రశేఖర్ ఆయన స్వగృహం నందు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలను ఘనంగా సన్మానించారు. మడకశిర శాసనసభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత తొలిసారిగా బుళ్లసముద్రం గ్రామానికి విచ్చేసిన సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ శనివారం ఎంఎస్.రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు లెంకప్ప, మాజీ సర్పంచ్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

అగళి, నవంబర్ 9 ప్రభాతవార్త



ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న తహశీల్దారు

ప్రభుత్వం ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ప్రవేశ పెట్టింది. 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా శనివారం, ఆదివారం రోజు అవకాశం కల్పించింది. ఆయా పంచాయితీల పరిధిలోని బిఎల్ఓల వద్దకు వెళ్లి అర్హులైన వారు ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేయించుకోవచ్చని తహశీల్దారు సుబ్బారావు తెలిపారు. అదే విధంగా ఓటరు జాబితాలో తప్పులు దొర్లిన వారు సైతం సరిచేసుకునే వెసులుబాటును కల్పించింది. ఈ రెండు రోజులను అర్హులైన వారు ఓటరుజాబితాలో పేర్లు నమోదు చేయించుకోవడానికి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్‌రావు, సర్వేయర్ కార్తిక్, హార్టికల్చర్ ఉద్యోగి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టిడిపిలో చేరిక

మడకశిర టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త



వైసిపి కార్యకర్తలను టిడిపి పార్టీలో కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మండల పరిధిలోని గుర్రప్పకొండ తాండ, కంబళ్ల పల్లి గ్రామానికి చెందిన 20 వైసీపీ కుటుంబాలు, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆదేశాల మేరకు కంబళ్లపల్లి టిడిపి నాయకుడు బిసి సెల్ జనరల్ సెక్రెటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, వైసీపీ కార్యకర్తలను టిడిపి కండువావేసి పార్టీలోకి ఆహ్వానించారు. గుర్రపు కొండ కంబాలపల్లి గ్రామాలనుంచి వైసీపీ పార్టీమెంబర్ గోపాల్‌నాయక్, తిప్పేలప్ప, రంగధామప్ప, నారాయణనాయక్, రామప్ప, రంగరాయప్పలతోపాటు మరికొంత మంది టిడిపిలో చేరారు. వైసీపీ పార్టీని వీడి టిడిపిలో చ ఏరిన కార్యకర్తలు మాట్లాడుతూ.. జనసేన, టిడిపి, బిజేపీ కూటమితో టిడిపి అధికారంలో వస్తుందని, జగన్ మాయమాటలు చెప్పి మోసం చేశారని పార్టీలో చేరిన కార్యకర్తలు పేర్కొన్నారు. అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని, గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. మా పయనం ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితోనే ఉంటుందని వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ రాగానే మడకశిర నియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, రవి, నాగేంద్ర, రమేష్, శ్రీరామప్ప, నాగ, రంగధామ తదితరులు పాల్గొన్నారు.

## అప్పరాశ్చెరువులో వేపచెట్టుకు కల్లు

బత్తలపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



వేపచెట్టుకు కల్లు కారుతున్న దృశ్యం

మండలంలోని అప్పరాశ్చెరువు గ్రామంలో వేపచెట్టుకు కల్లి కారుతోంది. ఇది గమనించిన గ్రామస్థులు తండోపతండాలుగా వచ్చి పూజలు చేస్తున్నారు. తాటి ,ఎట్లు, ఈత చెట్లకు కల్లు కారడం సహజం. అయితే వేపచెట్లుకు కల్లు కారడం పట్ల ప్రలు రకరకాలుగా చర్చించుకుంటున్నారు. కాలజ్ఞాని వీరబ్రంహేంద్రస్వామి వాక్కులు నిజమవుతున్నాయని కొందరు. కలికాలం కనుకనే ఇటువంటి వింతలు చూస్తున్నామని కొందు చర్చించుకోవడం కనిపించింది. కల్లు కారుతున్న వేపచెట్టుకు కొందరు మహిళలు పూజల చేశారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

బత్తలపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



చికిత్స పొందుతూ మృతిచెందిన మద్దిలేటి

మండలంలోని ఈదుల ముష్టూరు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవ్యక్తి మృతిచెందినట్లు బత్తలపల్లి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ధర్మవరం మండలం మల్కాపురం గ్రామానికి చెందిన మొండి మద్దిలేటి(39) మరుగుజ్జు వికలాంగుడు.ఈ నెల 3న మూడుచక్రాల వాహనంపై అనంతపురం నుండి మల్కాపురానికి వస్తుండగా కదిరి నుండి అనంతపురం వెళుతున్న కారు వాహనాన్ని ఢీకొనింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర రక్త గాయం కావడంతో అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు సిసి కెమెరాలలో చూసి గుర్తించి పోలీసులు స్వాధీనం చేసుకున్న ఒపగతి తెలిసిందే.బత్తలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేడే ఉచిత కంటి ఆపరేషన్ల వైద్య శిభిరం

ధర్మవరం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

పేద ప్రజలకు కంటి వెలుగులు ప్రసాదించడమే రోటరీ క్లబ్ యొక్క లక్ష్యమని రోటరీ క్లబ్ అధ్యక్షులు జయసింహ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివారం ఉదయం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిభిరానికి దాతలుగా కీ.శే.గోరకాటి పుల్లమ్మ, కీ.శే.గోరకాటి పెద్దారెడ్డి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని వ్యవహరిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో చికిత్సకు ఎంపిక కాబడ్డ వారికి ఉచిత ఆపరేషన్‌తోపాటు ఉచిత రవాణా సౌకర్యం, ఉచిత అద్దా పంపిణీ ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని పట్టణ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షుడు జయసింహతోపాటు కార్యదర్శి నాగభూషణ, కోశాధికారి సుదర్శన్ గుప్తా, ఉపాధ్యక్షులు నరేందర్‌రెడ్డి తెలియజేశారు.

## ప్రజల సమస్యలు తీర్చడమే నా లక్ష్యం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, నవంబర్ 9 ప్రభాతవార్త

పట్టణంలో 2, 4వ వార్డులలో తాగునీటి సమస్య ఎక్కువ ఉందని సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజు శనివారం ఉదయాన్నే యాదవ కాలనీలోకి వెళ్లి కాలనీలో ఉన్నటువంటి సమస్యలను మహిళలకు అడిగి తెలుసుకున్నారు. మా కాలనీలో నీటి సమస్య విద్యుత్ దీపాలు, సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యే రాజు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎమ్మెల్యే రాజు వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులకు యాదవ కాలనీకు తాగునీటి బోరు వేయించాలని విద్యుత్ స్తంభాలకు వీధిలైట్లు అమర్చాలని వెంటనే మున్సిపల్ అధికారులకు సూచించారు. కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను త్వరలోనే తీరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. ఉదయం పూట కాలనీలో సందర్శించి ఎమ్మెల్యే చేపడుతున్న టీ టైం కార్యక్రమం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండలో విద్యుత్ కార్యాలయంను ముట్టడించిన కాంగ్రెస్

- వినియోగదారులపై విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీల భారం ఉపసంహరించుకోవాలని డిమాండ్

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త




విద్యుత్ సబ్ స్టేషన్ ప్రధాన గేట్ మూయించి ఆందోళన నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వినియోగదారుల పై విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని మోపడాన్ని నిరశిస్తూ శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందుగల విద్యుత్ కార్యాలయంను ముట్టడించింది. కార్యాలయం ప్రధాన గేట్‌ను మూసివేసి అక్కడే ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ ఆందోళన నిర్వహించారు. అంతకు ముందు దివంగత వైఎస్సార్ కూడలి నుండి ప్రధాన రోడ్డు గుండా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శులు సోనియా శీనా, అబ్బాస్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రజలపై ఒక్క పైసా కూడా విద్యుత్ చార్జీల భారం మోపమని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం నేడు ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై మోయలేని భారం మోపుతోందన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరి కమీషన్ ప్రతిపాదించిన 17వేల కోట్ల భారంను ప్రభుత్వమే భరించాలని ప్రజలపై మోపరాదన్నారు. ఇప్పటికే నిత్యం పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో మరో భారం వేయడం దారుణమన్నారు. ఎన్నికల్లో గెలుపొందడానికి సూపర్ సిక్స్ పేరుతో ఉచిత పథకాల అమలుకు నోటికొచ్చిన హామీలు ఇచ్చిన కూటమి నేతలు నేడు వాటి అమలుపై దృష్టి పెట్టకుండా నమ్మి ఓట్లేసిన ప్రజల నడ్డివిరుస్తున్నారని మండిపడ్డారు. ట్రూ ఆఫ్ చార్జీల భారాన్ని ఉపసంహరించుకొని సూపర్ సిక్స్ హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీసీసీ అధ్యక్షులు వై.ఎస్.షర్మిల, డీసీసీ అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి నాయకత్వంలో రాబోవు రోజుల్లో వామపక్ష పార్టీలను కలుపుకొని మరిన్ని ఆందోళన కార్యక్రమాలను చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకలు చంద్ర, హరిప్రసాద్, ముక్కన్న, చంద్రశేఖర్, గనేనాయక్, ఎ ర్రిస్వామి, రమేష్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవారి పల్లకీ ఉత్సవం

- లక్ష్మినరసింహస్వామిను దర్శించుకొని మొక్కులు చెల్లించిన భక్తులు

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



శ్రీవారి పల్లకీ ఉత్సవం జరుగుతున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ సంవత్సరం కర్తీక అష్టమి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహుని పల్లకీ ఉత్సవం వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్‌బాబు ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. క్షేత్రం గుండా గలగలపారే నీటి జలపాతాలను తిలకించి సంతోషంగా గడిపారు. కాగా ఉదయం శ్రీవారి దర్శనానికి వచ్చిన భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థలన్నింటినీ బ్రష్టు పట్టించి ప్రభుత్వాన్ని విమర్శించడం అర్థరహితం

- విలేఖరుల సమావేశంలో టీడీపీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్, ఇతర నాయకులు

అసమర్థ పాలనతో వ్యవస్థలన్నింటినీ బ్రష్టు పట్టించిన వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజారంజక పాలన సాగిస్తూ ప్రజా సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ పాలనను గాడిలో పెడుతున్న కూటమి ప్రభుత్వం, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌పై విమర్శలు చేయడం అర్థరహితమని తెలుగుదేశం పార్టీ వజ్రకరూరు మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్ వాపోయారు. శనివారం వజ్రకరూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో స్థానిక నాయకులతో కలసి ఆయన మాట్లాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఉత్సవ విగ్రహాలుగా ఉన్న వైఎస్సార్‌సీపీ సర్పంచులు, ఎంపీపీ, జెడ్పీటీసీలు మండల సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ స్థానిక సంస్థలను బలోపేతం చేయడంకోసం 942 కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు. గ్రామాల్లో బ్లీచింగ్‌పౌడర్ చల్లడానికికూడా గతప్రభుత్వంలో పంచాయితీలవద్ద నిధులులేని పరిస్థితులను మర్చిపోయి అసమర్థపాలన చేసిన వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిను వెనుకేసుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో తాగునీటి సరఫరా కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా 150 కోట్ల రూపాయలు బకాయి పెట్టడంతో ప్రజల తాగునీటి కష్టాలకు కారకులైన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కొనకొండ్లలో జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రజలకు తాగునీటిని ఎందుకు అందించలేకపోయారో చెప్పాలన్నారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఒకనిర్ధిష్టమైన ప్రణాళికతో కొనకొండ్లలో సత్య సాయి నీటిపథకాన్ని బలోపేతంచేసి ప్రజలకు శుద్ధమైనతాగునీటిని అందించడానికి యుద్ధ ప్రాతిపదికన మైక్రో ఫిల్టర్స్ ఏర్పాటు చేయిస్తున్నారని అలాంటి వారిని విమర్శించడానికి ముందు ఆత్మ పరిశీలన చేసుకోవాలని నూతేటి వెంకటేష్ హితవు పలికారు. ఈ సమావేశంలో కడమలకుంట సర్పంచ్ సుదీప్, నాయకులు ప్యాపిలి నాగేంద్ర, నజీర్, వజ్రకరూరు మాజీ సర్పంచ్ దస్తగిరి, జనసేన కన్వీనర్ కేశవ, కొనకొండ్ల నారాయణస్వామి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ఒకరికి తీవ్ర గాయాలు

పెనుకొండ, నవంబర్ 09 ప్రభాతవార్త:



సంఘటనా స్థలంలో మృతి చెందిన విజయకుమార్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్సై వెంకటేశ్వర్లు

మండల పరిధిలోని జాతీయ రహదారిపై పులేకమ్మ దేవాలయ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమా దంలలో పట్టణానికి చెందిన విజయ్ంకువమార్(45)మృతి చెందగా నందీశ్వర్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు సోమందేపల్లి నుండి పెనుకొండకు ద్విచక్ర వాహనం పై వస్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడటంతో ప్రమాదం జరిగింది. విజయ్‌కుమార్ అక్కడిక్కడే మృతి చెందాడు. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. గాయపడ్డ నందీశ్వర్‌రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సంఘటన తెలుసుకున్న వెంటనే సంఘటనాస్థలానికి పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు చేరుకొని సహాయచర్యలు చేపట్టారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు జరగాల్సిన ఉచిత డిఎస్సీ స్క్రీనింగ్ ఆన్‌లైన్ పరీక్ష వాయిదా

ధర్మవరం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సాంఘీక సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖల ద్వారా ఎస్సీ, ఎస్టీల అభ్యర్థులకు రెసిడెన్షియల్ విధానంలో 2024 ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 10న జరగాల్సిన ఉచిత డిఎస్సీ స్క్రీనింగ్ ఆన్‌లైన్ పరీక్ష ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ, సాధికారత అధికారి శివరంగ ప్రసాద్ ఓ ప్రకటనలోతెలిపారు. తదుపరి ఆన్‌లైన్‌పరీక్ష తారీఖు అధికారికంగా వెలువడిన అనంతరం పరీక్ష నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

## ప్రజాపోరుబాట కరపత్రాలు పంపిణీ

గుంతకల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాపోరుబాటకు సంబంధించిన కరపత్రాలను శనివారం సిఐటియు కాలనీలో సిపిఎం నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పట్టణ కార్యదర్శి బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 14న మండల ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన నిత్యావసరధరలు, నిరుద్యోగ సమస్య, పెంచిన విద్యుత్ చార్జీలు, జమిలీ ఎన్నికలు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ తదితర సమస్యలపై కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శివర్గసభ్యులు మారుతిప్రసాద్, సాకే నాగరాజు, నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై శిక్షణ

గుంతకల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త



శిక్షణ ఇస్తున్న డాక్టర్ అరుణ

అందరికి క్యాన్సర్ పరీక్షలు అనే కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక భాగ్యనగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై ఎఎన్ఎం, ఆశాకార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ అరుణ, డాక్టర్ హరితలు మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దనే ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లోని ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## గోరంట్ల మఠంలో గోపూజా కార్యక్రమం

- విహెచ్‌పి మండల అధ్యక్షులు అన్నపూర్ణ ఆది ఆధ్వర్యంలో వేడుకలు

గోరంట్ల, నవంబర్ 9 ప్రభాతవార్త



గోపూజలో పాల్గొన్న విహెచ్‌పి నాయకులు

పట్టణంలోని కాయగూరల మార్కెట్‌లో గల మఠంలో శనివారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోపూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గో అష్టమిని పురస్కరించుకుని విహెచ్‌పి మండల అధ్యక్షులు అన్నపూర్ణ ఆదినారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా నారప్పస్వామి నేతృత్వంలో నిర్వహించిన గోపూజ కార్యక్రమంలో దాదాపు 50 మంది మహిళలు పాల్గొని సాంప్రదాయబద్ధంగా గోవులకు పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ హిందూ సాంప్రదాయాన్ని కొనసాగిం చుకునే విధంగా గోవులను రక్షించుకుందాం, మన సాంప్రదాయాలను కొనసాగించుకుందాం అంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రమేష్‌గుప్తా, మరెప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేషనల్ లీగల్ సర్వీసెస్ డే

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త



జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

అప్పీలుకు అవకాశం లేకుండా కేసులు పరిష్కరించుకు నేందుకు లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగపర్చుకోవాలని గుత్తి మండల న్యాయ సేవాసమితి చైర్మన్ మరియు అదనపు జిల్లా జడ్జి శ్రీహరి, సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారిలు పేర్కొన్నారు. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం నేషనల్ లీగల్ సర్వీసెస్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత వుందన్నారు. డిసెంబర్ 14న జరగబోయే లోక్‌అదాలత్‌ను సద్వినియోగపరుచుకుని కక్షిదారులు తమ కేసులు పరిష్కరించుకోవాలన్నారు. ఈ మేరకు పోలీసులు వారిలో చైతన్యం కల్పించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసియేషన్ అధ్యక్షులు రామశర్మ, ఉపాధ్యక్షులు రత్నం, కార్యదర్శి చంద్రశేఖర్, పిపి సుధీర్‌రెడ్డి, ఏజెపి తిమ్మారెడ్డి, సిబ్బంది మునెమ్మ, వరలక్ష్మి, సాదిక్‌వలి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ స్టూడెంట్‌కు ఆ 11 మంది రూ.50 వేలు సాయం

గోరంట్ల, నవంబర్ 9 ప్రభాతవార్త



ఆర్థిక సాయం అందచేస్తున్న దాతలు

గోరంట్ల మండలం శ్రీరేణుక యల్లమ్మదేవి ఆలయం సేవాసమితి సభ్యులు తోటి కులస్తునికి సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. పుత్తూరులోని శ్రీసిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ ఫైనలియర్ చదువుతునన హేమంత్‌కుమార్ విద్యాభ్యాసంలో మంచి ప్రతిభ చూపిస్తున్నప్పటికి ఆ విద్యార్థికి ఉన్నత చదువులు చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాన్న ఆ విద్యార్థి తల్లిదండ్రులు గిరిస్వామి, విజయలక్ష్మి దంపతుల అభ్యర్థన మేరకు గోరంట్ల మండల శ్రీరేణుక యల్లమ్మదేవి సేవాసమితి సభ్యులు స్పందించి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందచేసి తమ వంతు బాధ్యతను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం దాతలు కొండాపురం వేణుగోపాల్, సాయిప్రశాంత్‌గౌడ్, ప్రభుత్వ ఉపాధ్యాయులు కమ్మవారిపల్లి నాగేంద్ర, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ మహేష్, జీనవాండ్లపల్లి రమేష్, వెంకటేష్ గౌతమి, నార్పల సునీల్‌కుమార్, బూదిలి కుమార్, బూదిలి ప్రహ్లాదతో పాటు ప్రభుత్వ ఉపాధ్యాయులు నాగేంద్ర మిత్రబృందం టీచర్ ప్రవీణ్, పెట్రోల్ బంక్ యజమాని హంబయ్య, టీచర్ ఈశ్వర్‌రెడ్డి ఆ విదార్థికి ఆర్థిక సాయం అందించి ఆదర్శంగా నిలిచారు.

## గుత్తిఆర్ఎస్‌లో పోలీసుల నాకాబంది

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త




పోలీసులు తనిఖీ చేస్తున్న దృశ్యం

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా శనివారం తెల్లవారుజామున సిఐ వెంకటేశ్వర్లు ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు గుత్తిఆర్ఎస్‌లో పలు అనుమానాస్పద గృహాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు శాంతియుతంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ మాణిక్యం, హెడ్‌కానిస్టేబుల్ ప్రకాష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పుట్టపర్తిలో మైనాస్వామి పుస్తకావిష్కరణ నేడు

పుట్టపర్తి రూరల్ నవంబర్ 09 ప్రభాతవార్త




ప్రారంభించనున్న పుస్తక ముఖచిత్రం.

శ్రీసత్యసాయి జిల్లాలోని ప్రాచీన ఆలయాల చరిత్ర సంస్కృతి ప్రాచీన వైభవాన్ని నేటి తరానికి పరిచయం చేయడం కోసం ప్రాచీన ఆలయాల వైభోగం లనే పుస్తకాన్ని పుట్టపర్తి సాయిఆరామం లో ఆదివారం ఆవిష్కరించనున్నట్లు చరిత్రకారుడు మైనాస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.ప్రముఖ శైవ క్షేత్రమైన హేమావతి మొదలుకొని లేపాక్షి వీరభద్రాలయం పెనుకొండలోని ప్రాచీన శివాలయాలు కాశీ విశ్వేశ్వర అవిముక్తేశ్వర సన్నిధి గోరంట్ల మాధవరాయల గుడి వానవోలు రంగనాథస్వామి దేవాలయం కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధి తదితర ఆలయాల గురించి తన పుస్తకంలో వివరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.హిందూపురం ఎంపి బికె పార్థసారథి,సమాచారశాఖ మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి,మాజి ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,దేవాలయశాఖ ఉప కమీషనర్ శ్రీవి శ్రీనివాసరెడ్డి,తదితర ప్రముఖులు పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గోన పోతున్నట్లు మైనాస్వామి వివరించారు.కార్యక్రమంలో పుట్టపర్తి పరిసర గ్రామాల ప్రజలు పాల్గొనాలని ఆయన తెలిపారు.

## అత్తింట్లో అల్లుడి దొంగతనం..

- నాలుగు రోజుల్లో కేసు ఛేదించిన రూరల్ పోలీసులు



స్వాధీనం చేసుకున్న వాటిని చూపుతున్న పోలీసులు

ధర్మవరం, నవంబర్ 9 ప్రభాతవార్త

ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం ఎస్సీ కాలనీలో ఈ నెల 5వ తేదీన దొంగతనం జరిగినట్టు గ్రామంలో నివాసముంటున్న సాకే ఓబులమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంట్లో బీగాన్ని పగలగొట్టి ఒక బంగారు నెక్లెస్, బంగారు గణేష్ డాలర్, బంగారు చైన్, నాలుగు జతల కమ్మలు, అందులో రెండు జతల రాళ్ల కమ్మలు, రెండు జతల సాదా కమ్మలు, మూడు జతల బంగారు మాటీలు, మూడు రాళ్ల బంగారు ఉంగరాలు, ఒక చిన్న బంగారు ఉంగరం కలిపి 6.5 తులాల బంగారం నగలను దొంగలు దోచుకుని వెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేసింది బాధితురాలు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న రూరల్ పోలీసులు నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించి బాధితులకు న్యాయం చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్సై శ్రీనివాసులు విలేకర్లతో మాట్లాడుతూ.. 10 సంవత్సరాల క్రితం ఫిర్యాది తన పెద్ద కూతురు పుష్పాంజలికి ధర్మవరం టౌన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన చందమామ రవికిచ్చి వివాహం జరిపించడం జరిగిందని, పెళ్లైన మూడు సంవత్సరాలు ఇద్దరు సంసారం చక్కగా కొనసాగిందని, అనంతరం ఇద్దరి మధ్య గొడవల కారణంగా విడిపోవడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఫిర్యాదు కూతురు పుట్టింట్లో ఉంటోందని ఫిర్యాదు అల్లుడు రవి చెడు వ్యసనాలకు అలవాటు పడి, గత కొన్ని రోజుల క్రితం నుంచి దొంగతనాలు చేద్దామని నిర్ణయించుకుని ఈ నెల 5వ తేది రవి తన కూతురుకి ఆరోగ్యం బాగా లేదని తెలిసి, చూడటానికి గొట్లూరుకి వచ్చాడు అని, ఫిర్యాది ఇంట్లో ఎవరి పనుల నిమిత్తం వారు వెళ్లిపోగా బాధితురాలు ఒక్కతే ఇ ంట్లో ఉండి తను కూడా పనిమీద ఇంటి వాకిలికి బీగం వేసి వెళ్లిపోవడం జరిగిందన్నారు. ఇదే అదునుగా చేసుకుని మెల్లగా రవి ఇంటి బీగాన్ని పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారు ఆభరణాలు దొంగతనం చేసి పారిపోవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 8వ తేది సాయంత్రం నాలుగున్నర గంటలకు నాగలూరు గ్రామంలోని బస్టాప్ వద్ద ముద్దాయిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి దొంగలించిన సొమ్మును స్వాధీనం చేసుకుని, కోర్టుకు పంపడం జరిగిందని తెలిపారు. ముద్దాయి చందమామ రవి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్నాడని పోలీసులు తెలిపారు. ఈ కేసు ఛేదించినందన సిబ్బందిని జిల్లా ఎస్పీ రత్న అభినందించారు.

## దళిత యువకునిపై కేసు ఎత్తివేయాలి

**- దళిత సంఘాల నాయకుల డిమాండ్**

గుంతకల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త



మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

కర్నూల్ జిల్లా హాలహర్వి మండలం బూళ్యం గ్రామంలో జరిగిన ఘటనలో దళిత యువకుడు ఉమేష్‌పై పెట్టిన అక్రమ కేసును ఎత్తివేయాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బిసి కులస్తుల చేతుల్లో దాడికి గురైన ఉమేష్ పోలీసుస్టేషన్‌లో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి కేసు పెడితే ఆ కేసును నిర్వీర్యం చేయడానికి అతనిపైనే రేప్ కేసు బనాయించడం సిగ్గుచేటన్నారు. బాధితున్ని రక్షించాల్సిన పోలీసులే దోషులకు అండగా నిలవడం బాధాకరమన్నారు. దళిత యువకునికి న్యాయం జరగకపోతే ఎస్‌సి కమీషన్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి రక్షణ సమితి అధ్యక్షులు మహేంద్ర, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కో కన్వీనర్ భీమలింగ, న్యాయవాది కోరి చంద్రశేఖర్, నాయకులు నరసన్న, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభల గోడపత్రికలు విడుదల




గోడపత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, నవంబర్ 9 ప్రభాతవార్త

ఈ నెల 27 నుండి 30 వరకు విజయనగరంలో జరగనున్న ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు సంబంధించి గోడపత్రికలను శనివారం ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు వినోద్, వెంకటనాయక్ మాట్లాడుతూ విద్యారంగ వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభలకు విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రోహిత్, సమీర్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి సర్కార్ అండతోనే మైనార్టీల మనుగడ

**- మౌలానా ముస్తాక్‌అహ్మద్‌కు చైర్మన్ పదవి ఇవ్వడంపై అజంతుల్లా హర్షం**

గోరంట్ల, నవంబర్ 9 ప్రభాతవార్త



శుభాకాఆక్షలుౌెలుఎఏౌునవీ మె.నారీదీ నే

రాష్ట్రంలో ఏర్పడిన కూటమి సర్కార్ అండదండలతోనే రాష్ట్రంలోని మైనార్టీల మనుగడ సాధ్యమైందని టిడిపి మైనార్టీ నేత అజంతుల్లా అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా ప్రకటించిన ఏపి స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎంపికైన మౌలా నాముస్తాక్ అహ్మద్‌కు తెలుగుదేశం పార్టీ శ్రీసత్యసాయి జిల్లా మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి అజంతుల్లా శుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్‌కు నూతనంగా ఎంపికైన మౌలానాముస్తాక్‌అహ్మద్‌తో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ మైనార్టీ నేత అజంతుల్లా రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేశారు.

## మీ సహాయానికి ఇదే మా అభినందనమాల

**- పల్లె, పార్థలను సన్మానించిన ఎస్‌సి, ఎస్‌టి జిల్లా మానిటరింగ్ కమిటీ టీం**

గోరంట్ల, నవంబర్ 9 ప్రభాతవార్త



ఎంపి, ఎమ్మెల్యేలను సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు గోరంట్లకు చెందిన దేవరకొండ ఉమాశంకర్ ఆధ్వర్యంలో ఎంపి, ఎమ్మెల్యేలను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఉమాశంకర్‌తో పాటు రామాంజినప్ప, కృష్ణమూర్తి, గంగులయ్య, శ్రీనివాస్‌నాయక్, ఆరుద్ర శ్రీనివాస్, వీరనారాయణలు హిందూపురం ఎంపి బికె పార్థసారధి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## పాలసముద్రంలో ముమ్మరంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టిడిపి నేతలు

గోరంట్ల, నవంబర్ 9 ప్రభాతవార్త

గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయతీలో శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల నాయకులు ముమ్మరంగా చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు బెల్లాలచెరువు చంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్, జయచంద్రారెడ్డి, అశ్వర్థనారాయణ, ఈడిగ కృష్ణ, లింగప్పల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గేట్స్ ప్రొఫెసర్‌కు డాక్టరేట్



ప్రొఫెసర్‌ను అభినందిస్తున్న దృశ్యం

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త

గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కె మొహమ్మద్‌ఇమ్రాన్‌కు అనంతపురం జెఎన్‌టియు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన స్టాక్ మార్కెట్ కార్పోరేట్ యాక్షన్ అనే అంశంఐ పరిశోధించి డివిడెండ్ బోనస్ ఇష్యూ షేర్ల బైబ్యాక్ ప్రభావం స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోని కొన్ని కంపెనీలకు సంబంధించిన షేర్ ధరలపై ప్రభావం అనే అంశాన్ని అధ్యయనం చేసి పరిశోధన పత్రాన్ని జెఎన్‌టియుకు సమర్పించారు. తమ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకునికి డాక్టరేట్ రావడం తమకెంతో గర్వకారణమని గేట్జ్ కళాశాల కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరుక్టర్ శ్రీవాణి, ఎండి రఘునాథరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌లు సన్మానించారు.

## ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమం

గుత్తి, నవంబర్ 9 ప్రభాతవార్త



పోలింగ్ బూత్‌ను తనిఖీ చేస్తున్న తహశీల్దార్

గుత్తి మున్సిపాలిటీ, గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శనివారం ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ బూతుల్లో బిఎల్‌ఒలు అర్హులైన వారి నుండి ఫారం-6,7,8లను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని తహశీల్దార్ ఓబులేసు తనిఖీ చేశారు. ఈ అవకాశాన్ని అర్హులైన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## మడకశిర నియోజకవర్గ అభివృద్ధే మయయా ధ్యేయం

**- ఎంఎల్ఏ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి**



సోలార్ పార్క్ కోసం స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

గుడిబండ, నవంబర్ 9 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ అభివృద్దే మా ధ్యేయమని ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తిలు తెలిపారు. నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న మడకశిర నియోజకవర్గం ప్రజలకు భరోసానిస్తూ గుడిబండ మండల పరిసరాల్లో దాదాపు 6వేల ఎకరాల్లో సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేంఉదకు స్థల పరిశ్రలన చేశారు. ఈసంరద్భంగా వారు మాట్లాడుతూ.. మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలు సహకరించాలని కోరారు. ఈ క్రమంలో గుడిబండ మండల పరిసరాల్లో సోలార్ పార్క్ ఏర్పాటు చేయడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనంద్‌కుమార్, సోలార్ ఇంజినీర్ శివశంకర్, మండల రెవెన్యూ అధికారులు, తేదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, అమరాపురం గణేష్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మంజునాథ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు కృష్ణమూర్తి, క్లస్టర్ ఇన్‌చార్జులు లక్ష్మినరసప్ప, భీమరాజు, ఎంపిటిసి వనజాశశిధర్, మాజీ ఎంపిటిసిలు భోజరాజు, వెంకటేష్, మాజీ సర్పంచు శ్రీనాథ్, బూదిపల్లి జయరామప్ప తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ధర్మవరంలో ముసుగు దొంగల హల్‌చల్

**- నడుచుకు వెళ్తున్న మహిళ మెడలో చైన్ లాక్కెళ్లిన దొంగలు**

ధర్మవరం, నవంబర్ 9 ప్రభాతవార్త



గొలుసు లాక్కెళ్లారని చెబుతున్న బాధితులు

ధర్మవరం పట్టణంలో ముసుగు దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. గత కొంతకాలంగా వీరి ఆగడాలు తగ్గినప్పటికీ తిరిగి మళ్లీ ప్రారంభమయ్యాయి. ధర్మవరం పట్టణంలోని వన్ టౌన్, టూ టౌన్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముసుగు దొంగల చైన్ దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. తాజాగా శనివారం మధ్యాహ్నం పట్టణంలోని శారదా నగర్‌లో రోడ్డు వెంబడి నడుచుకు వెళ్తున్న ఓ మహిళ మెడలో గొలుసు లాక్కెళ్లారు ముసుగు దొంగలు, వివరాలు చూసినట్లైతే..ధర్మవరం పట్టణంలోని శారద నగర్‌లో గుర్తు తెలియని దొంగలు శాంతి నగర్‌కు చెందిన రాములమ్మ తన కూతురు ఇంటికి నడుచుకుంటూ వెళ్తుండగా ఇద్దరు వ్యక్తులు ముఖానికి మాస్కులు వేసుకుని వచ్చి తన మెడలో ఉన్న 3.50 తులాల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారని బాధితురాలు స్థానికులు, పోలీసుల వద్ద వాపోయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానికులు టూ టౌన్ పోలీసులకు వారు ఫజర్యాదు చేశారు. వన్‌టౌన్, టూ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్, రెడ్డప్పలు సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి బాధితురాలితో వివరాలను అడిగి తెలుసుకొని చుట్టుపక్కల ప్రాంతాలలో గాలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. బాధితురాలుఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. కొన్ని నెలలుగా ధర్మవరంలో చైన్‌స్నాచింగ్ కేసులో తగ్గాయని, అయితే ప్రస్తుతం తిరిగి మొదలు కావడంతో పట్టణ మహిళలు భయాందోళనలకు గురవుతున్నారు. పోలీసులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపట్టాలని, మహిళలకు భద్రత కల్పించాలని కోరుతున్నామని పట్టణ ప్రజలు వేడుకున్నారు.

## డిసెంబర్ 29న డీఎస్సీ ఎస్జీటీ ప్రతిభా పరీక్ష

కొత్తచెరువు, నవంబర్ 09, ప్రభాతవార్త

వధాన్య జన సొసైటీ ఆధ్వర్యంలో జిల్లాలో అర్హత కలిగిన డీఎస్సీ ఎస్జీటీ అభ్యర్థులకు డిసెంబర్ 29వ తేదీ కొత్తచెరువు మండల కేంద్రంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించబడునని నిర్వహకులు అశోక్ పడపాటి తెలిపారు. ఈ మేరకు శనివారం టాలెంట్ టెస్ట్ కి సంబంధించిన పోస్టర్లు ను విడుదల చేశారు. పరీక్ష రాయగలిగే అభ్యర్థులు జన సొసైటీ వెబ్సైట్లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## రైలు కింద పడి మృతి చెందిన మృతుని ఆచూకీ లభ్యం

**- కుటుంబ సభ్యులకు తెలిపిన హిందూపురం జిఆర్‌పి పోలీసులు**

ధర్మవరం, నవంబర్ 9 ప్రభాతవార్త



మృతుడు బోయ ఆకుతోట నాగరాజు (ఫైల్‌ఫోటో)



ఆనవాలను గుర్తిస్తున్న మృతుడి బంధువులు

ధర్మవరం పట్టణంలోని డిఎల్ఆర్ కాలనీ సమీపంలో 2023 డిసెంబర్ 28న ఓ వ్యక్తి రైలు కింద పడి మృతి చెందడం జరిగింది. ఈ కేసును హిందూపురం జిఆర్‌పి పోలీసులు ఛేదించారు ఈ సందర్భంగా హిందూపురం హెడ్ కానిస్టేబుల్ ఎరిస్వామి మాట్లాడుతూ.. చనిపోయిన రోజు మృతుని వేలి ము ద్రలు తీసి నిపుణులకు పంపగా నిన్నటి రోజు నవంబర్ 8న మృతుని విరవాలు అందాయని తెలిపారు. మృతుడు బోయ ఆకుతోట నాగరాజు (38) కళ్యాణదుర్గం మండలం పాల్వాయిలో నివసిస్తున్నారని తెలిపారు. మృతుడు కళ్యాణదుర్గం పోలీస్‌స్టేషన్‌లో 2008లో ముద్దాయిగా ఉన్నాడని, తదుపరి శిక్ష పడిన తర్వాత శిక్ష అనుభవించి జైలు నుంచి రిలీజ్ కావడం జరిగిందన్నారు. అనంతరం ధర్మవరం చుట్టుపక్కల బేల్దారి పని చేసుకుంటూ జీవించేవాడని తెలిపారు. మృతుని తల్లి రామాంజినమ్మ, తమ్ముడు రామచంద్ర స్టేషన్‌కి రాగా ఫోటోలు వివరాలు చూపించడం జరిగిందని, తద్వారా మృతుని వివరాలు తెలిసి చనిపోయిన వ్యక్తి తన కుమారుడిగా తల్లి గుర్తించడం జరిగిందన్నారు.

## ప్రతిభ కనబర్చిన ఆర్టిసి ఉద్యోగులకు నగదు, ప్రశంసా పత్రాలు అందజేసిన డిపో మేనేజర్ సత్యనారాయణ

ధర్మవరం రూరల్, నవంబర్ 9 ప్రభాతవార్త



ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం ఆర్టిసి డిపోలో ఆర్టిసి ఆదాయ అభివృద్ధికి కృషి చేసిన ప్రతిభ కనపరిచిన ఆర్టిసి ఉద్యోగులకు నగదుతోపాటు ప్రశంసా పర్తఆలను డిపో మేనేజర్ సత్యనారాయణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆదర్శన ఉద్యోగులతో అభివృద్దిన సభను నిర్వహజంచారు. అనంతరం అక్టోబర్-2024లో ఉత్తమ ప్రతిభ ఘనపరిచిన కండక్టర్లు డ్రైవర్లు గ్యారేజ్ సిబ్బందికి తన చేతుల మ ఈదుగా నగదు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఆ ప్రతి ఒక్కరూ రాబోయే రోజులలో మరింత పోటీతత్వంతో విధులు నిర్వర్తించి డిపోకు మంచి గుర్తింపు తేవాలని ఆయన ఉద్యోగులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాములు, జిపిరెడ్డి, నాగశేఖర్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతాలు తెరవడానికి ఈ నెల 15 వరకు గడువు

**-పోస్టుమాస్టర్ మధుసూదన్**

అమరాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త



పోస్టుమాస్టర్ మధుసూదన్

నూతనంగా ఇండియా పోస్టల్ పేమెంట్ బ్యాంకు ఖాతాలు తెరవడానికి ఈ నెల 15వతేదీ వరకు గడువు వున్నట్లు అమరాపురం మండలం హాలుకూరు బ్రాంచ్ పోస్టుమాస్టర్ మధుసూదన్ ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ, ప్రాంతీయ బ్యాంకులతో సమానంగా ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా అర్హులైన వారికి ఆర్థిక సాధికారత మరియు ప్రభుత్వం అందించే వివిధ అభివృద్ధి పథకాలను ఆర్థిక సహాయ సదుపాయాల్లో లబ్ది పొందవచ్చన్నారు. సత్యసాయి జిల్లాలో 472 పోస్టాఫీసుల్లో ఈ సేవలు అందుబాటులో వుంటాయని ఈ నెల 15వరకు హాలుకూరు పోస్టాఫీస్ ఆవరణలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గించాలి

**- కాంగ్రెస్ నాయకులు బిల్లే ముత్యాలు డిమాండ్**

కనగానపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంపుకు నిరసనగా రాప్తాడు నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు బిల్లే ముత్యాలు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సబ్ స్టేషన్‌లో కూర్చుని నిరసన చేపట్టారు. సీఎం చంద్రబాబు డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిల్లే ముత్యాలు మాట్లాడుతూ.. దీపావళి వెలుగులు అంటూనే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యుత్ చార్జీలు పెంచి పేద, మధ్య తరగతి కుటుంబాల నడ్డి విరుస్తున్నారని వెంటనే విద్యుత్ చార్జీల పెంపును విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం విద్యుత్ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకులేటి నాగేష్, గడ్డం మంజునాథ్, పిబి ముత్యాలు, మల్లయ్య, అంకె సన్న, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కలెక్టరేట్‌లో జాతీయ విద్యాదినోత్సవం

పుట్టపర్తి (కల్చరల్), నవంబర్ 09, ప్రభాతవార్త

ఈ నెల 11వ తేదిన భారత మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి దివంగత మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని కలెక్టర్,జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ వారి ఆధ్వర్యంలో మైనారిటీ వెల్ఫేర్ డే,నేషనల్ ఎడ్యుకేషన్ డే నిర్వహిస్తున్నట్లు జల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి రామసుబ్బారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. సోమవారం ఉదయంసమయం 09:30 గంటలకు సాయి ఆరామం, గణేశ్ సర్కిల్ నందు మోలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి చిత్ర పటానికిపూలమల ఆవిష్కరణ, జయంతి కార్యక్రమమునిర్వహించబడుతుందని, కావున ప్రజా ప్రతినిదులు, ముస్లిం మత పెద్దలు,ముస్లిం కమ్యూనిటి లీడర్లు, ముస్లిం ప్రజలు, విద్యార్థులు, జిల్లా అధికారులు,ప్రజలు యావన్మంది పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమమును విజయవంతంచేయాలని ఆయన కోరారు.

## కొనసాగుతున్న టిడిపి సభ్యత్వ నమోదు

బత్తలపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త




ప్రజలనుండి అర్జీలు స్వీకరిస్తున్న టిడిపి నేతలు

మండలంలో టిడిపి మొదలుపెట్టిన సభ్యత్వ నమోదు నిర్విరామంగా కొనసాగుతోంది. శనివారం మండల కేంద్రంలో చేపట్టిన నమోదుకు విశేష స్పందన లభించినట్లు టిడిపి నాయకులు తెలిపారు. అంతకుముందు ప్రజాసమస్యల పరిష్కారవేదిక,సభ్యత్వ నమోదు గ్రామసభచేపట్టారు. ఈసందర్భంగా మండలకన్వీనర్ గోనుగుంట్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్నవారికి పార్టీ అన్నిరకాలుగా అండ దండలు వుంటాయన్నారు. లక్షరూపాయల సభ్యత్వంతో శాశ్వత సభ్యత్వం ఇస్తారన్నారు.కార్యకర్తల కుటుంభాలకు విద్య, వైద్యం, ఉపాధి కోసం పార్టీ తోడుంటుందన్నారు. అనంతరం నిర్వహించిన ప్రజావేధిక గ్రామసభలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాధులను స్వీకరించారు. వీటిలో ఫించన్‌కు 12, ఇంటిస్థలంకు 20, కొత్త రేషన్ కార్డులకు 3, కరెంటు సమస్యకు 2అర్జీలు ప్రజల నుండి వచ్చినట్లు తెలిపారు. బత్తలపల్లి ఎస్సీ కాలనీలో తరాలుగా నెలకొన్న వీధిలైట్లు, సైడు కాలువలు, మంచినీటి సమస్యలు తీరడంలేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. వీటన్నింటిపైన అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ బత్తలపల్లి చెరువుకు పిఏబిఆర్ నుండి నీటిని విడుదల చేయాలని, అదే క్రమంలో చెరువుకు వచ్చే కాలువ మరమ్మత్తులు చేపట్టాలని టిడిపి నాయకులను కోరడంతో వారు వెళ్లి చెరువును పరిశీలించారు. బత్తలపల్లి చెరువుకు నీటిని అందించేందుకు ఎటువంటి ప్రణాళికలు తయారు చెయ్యాలనే దానిపై ఇరిగేషన్‌అధికారులతో ఫోన్‌లో చర్చించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నెట్టెం రమణ, బత్తల మనోజ్, జక్కంపూడి నాగభూషణ, ముత్తవల్లి సులేమాన్, గడుపూటి రమేష్‌బాబు, ఎల్ఎస్ సుభహాన్, మహమ్మద్ రఫీ, గుండుసాబ్, పల్లపోతుల శ్రీరాములు, దేరంగుల హరి తదితరులు పాల్గొన్నారు.

## మహిళకు అరుదైన ఏబీ నెగిటివ్ రక్తదానం

**- రైతు రంజిత్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన మహిళ కుటుంబీకులు**

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



అరుదైన ఏబీ నెగిటివ్ రస్తాన్ని దానం చేస్తున్న రైతు రంజిత్‌కుమార్

పట్టణంలోని ఎన్. జానకిరామయ్య హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ధరణి అనే మహిళకు గుంతకల్లు మండలం కొంగనపల్లికు చెందిన రైతు రంజిత్‌కుమార్ తన అరుదైన ఏబీ నెగిటివ్ రక్తాన్ని దానం చేశారని గుంతకల్లుకు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ శనివారం తెలిపారు. మహిళకు అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు సూచించగా మహిళ కుటుంబ సభ్యులు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు సంప్రదించగా విషయాన్ని దాత రంజిత్‌కుమార్‌కు సమాచరం ఇవ్వగా అయన గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తదానం చేశాడన్నారు. ఈ సందర్భంగా మహిళా రోగి కుటుంబ సభ్యులు రక్తదాతతోపాటు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్‌పై వజ్రకరూరు పీహెచ్‌సీలో సిబ్బందికి శిక్షణ

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ తేజస్వి

వజ్రకరూరు పీహెచ్‌సీలో శనివారం వైద్య ఆరోగ్య సిబ్బందికి క్యాన్సర్ స్క్రీనింగ్‌పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్‌వలి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు సంయుక్తంగా గడప గడపకు వెళ్లి కుటుంబ సభ్యులకు, ప్రజలకు క్యాన్సర్ వ్యాధి ఎలా వస్తుంది, వాటి లక్షణాలపై అవగాహన కల్పించాలన్నారు. క్యాన్సర్ వ్యాధిని నిర్మూలించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వైద్యులు, సిబ్బంది, స్వచ్ఛంధ కార్యకర్తలు, యువత చేయి చేయి కలిపి క్యాన్సర్ వ్యాధిని తరిమికొడదామని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి గురుప్రసాద్, సూపర్‌వైజర్లు నాగశంకర్, సుశీలమ్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ జిల్లాల ఇంచార్జ్‌గా మీనుగ గోపాల్

ఉరవకొండ, నవంబర్ 9 ప్రభాతవార్త



మీనుగ గోపాల్

ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాయలసీమ జిల్లాల ఇంచార్జ్‌గా డీజీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డా॥మామిడి సుదర్శన్ నియామక ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా రాయలసీమ జిల్లాల ఇంచార్జ్ మీనుగ గోపాల్ మాట్లాడుతూ కేంద్ర కమిటీ ఆదేశాలను పాటిస్తూ రాష్ట్రంలో వీలైనంత త్వరగా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వర్గీకరణ అమలుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లా, అసెంబ్లీస్థాయి, పట్టణ, మండలాల వారిగా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ఛైర్మెన్ డా॥మామిడి సుదర్శన్, కన్వీనర్ కన్నెకంటి సజ్జనరావుకు మీనుగ గోపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## అపార్ ఐడిలను త్వరితగతిన పూర్తీ చేయండి

**-డిఐఇఓ రఘునాథ్ రెడ్డి**

కొత్తచెరువు, నవంబర్ 09,ప్రభాతవార్త

శ్రీ సత్య సాయి జిల్లా అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఒకేషనల్ కళాశాలలు . మోడల్ స్కూల్స్ .కేజీబీవీ స్కూల్స్ ఇలా ప్రతి కాలేజీలోనూ అపార్ నమోదు శాతం జిల్లాలో 15 శాతం కూడా పూర్తి కాలేదు అన్ని కళాశాల ప్రిన్సిపాల్స్ వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టి అపా ర్ జనరేటెడ్ ను పూర్తిచేయాలని ఆయా పాఠశాల ప్రిన్సిపాల్‌లకు డిఐఇఓ రఘునాథ్ రెడ్డి సూచించారు. ఈ మేరకు శనివారం ఆయనమాట్లాడుతూ, శ్రీ సత్యసాయి జిల్లా లోమొత్తం 121 కళాశాలలో అపార్ ఐడి నమోదు సింగల్ నెంబర్ కూడా దాటని కళాశాల 35 ఉన్నాయని, ఇప్పటికీ అపార్ ఐడి నమోదు సున్నా నమోదు శాతం రెండు కళాశాలలు, ఒక అపార్ ఐడి మాత్రమే జనరేట్ చేసిన కాలేజీలు ఆరు ఉన్నాయన్నారు. 2 అపార్ ఐడి కార్డ్స్ జనరేట్ చేసిన కాలేజీలు జిల్లాలో ఆరు మాత్రమే కలవని, ఈనెల 30 లోపు అపార్ ఐడి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్జెడి సూచించినప్పటికీ కళాశాలలో ప్రిన్సిపల్‌లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అపార్ నమోదు శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపల్ ప్రత్యేక దృష్టి పెట్టి విద్యార్థుల అపార్ ఐడిను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

